ప్రజాశక్తి

గురువారం 23 జనవరి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



మెప్మా నిర్వహణలో అర్బన్ మార్కెట్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గుంటూరు జిల్లా మెప్మా శాఖ మిషన్ డైరెక్టర్ ఆదేశాలానుసారం తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ నిర్వహిస్తున్నట్లు తెనాలి మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న తెలిపారు. తెనాలి పురపాలక సంఘం కార్యాలయం ఎదురుగా నిర్వహించనున్న అర్బన్ మార్కెట్ నేడు, రేపు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటన విడుదలచేశారు. పట్టణ, గ్రామీణప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు.

NAME CHANGE

I, DABBAKUTI SAMBASIVA RAO S/O VENKATESWARA RAO, age about 35 years, R/o D.No.2-41, Near Sivalayam Bajar, Returu Village, Kakumanu Mandal, Guntur District, A.P., do hereby solemnly affirm and stated as follows:

I obtained my name as DABBAKUTI SAMBASIVARAO date of birth is 02-06-1989. My name and my father name's was wrongly mentioned in my Board of Secondary Education Roll No.0138927 as DABBAKUTTI SAMBASIVARAO. And my correct name as DABBAKUTI SAMBASIVARAO. And my father name was wrongly mentioned as DABBAKUTTI VENKATESWARAO instead of DABBAKUTI VENKATESWARARAO. In that proof my Aadhaar Card No. 9959 1848 1344 is filed your reference

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ లో మొదటి పేజి పోయినది, డాక్యుమెంట్ నెం: 1308/2008

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామం, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, డోర్ నెం: 3-66- 2-1 రు వాస్తవ్యులు నల్లగోర్ల క్రిష్ణ గారి కుమారుడు నల్లగోర్ల వెంకట శివ నాగబాబు, వయస్సు 45 సం॥ లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ నల్లగోర్ల వెంకట శివ నాగబాబు నకు నవులూరు నందు డోర్ నెం 4-729, ప్లాట్ నెం 46,లో బాపతు చ.గ 381 లలో తూర్పు వైపు గల భాగం చ.గ 100 లు ఖాళీ నివేశన స్థలం కలదు. సదరు డాక్యుమెంట్ నెం 14981/2019, ది.13-11-2019 న SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. నా క్లయింట్ ది. 08-01-2025 వ తేదిన ఉదయం 11 గం॥ల సమయంలో ఇంటి వద్ద నుంచి జీరాక్స్ నిమిత్తం ఉండవల్లి సెంటర్ కి వెళ్ళి అక్కడ జీరాక్స్ తీపించుకోను సమయంలో నా క్లయింట్ యొక్క స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ లో గల మొదటి పేజి ఉండవల్లి సెంటర్ వద్ద గల జీరాక్స్ సెంటర్ వద్ద పోయినది. సదరు లింకు డాక్యుమెంట్ నెం 1308/2008, ది.13-02-2008 న SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ లో మొదటి పేజి కోసం ఎంత వెతికనను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు డి., మంగళగిరి సబ్ డి యిలాకా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామపంచాయితి ఏరియాలో చేరిన, నవులూరు గ్రామంలో గల ఆస్తినినేను నా స్వార్జితముగా ది.24.6.2002 వ తేదీన కంద్రాతి సుబ్బారావు గారి వలన విక్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1 పుస్తక, నెం. 3492/2002రుగా రిజిష్టరు పొందిన రీత్యా నాకు సంక్రమించి నా స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కుభుక్తములందు వుండి యీరోజున నీకు దఖలు పరచిన నవులూరు గ్రామం తాలూకు డి.నెం. 98రు య4.5 సెంట్లు మింజుమలె నవులూరు పంచాయితి 4వ బ్లాకు డోర్.నెం.4-729రు అసస్మెంట్ నెం. 1643రు ప్లాటు నెం.46 రు రెల్లుగడ్డి ఇల్లు హద్దు :-

తూర్పు:- ప్లాటు నెం.55రు స్తలం హద్దు. అ 45 లు.
దక్షణం :ప్లాటు నెం.47రు స్తలం హద్దు. అ 76.3లు.
పడమర:- అ 24లు వెడల్పు గల రోడ్డు హద్దు. ఆ 45 లు.
ఉత్తరం:- అ 24లు వెడల్పు గల రోడ్డు హద్దు. అ 76.3లు.

యీ హద్దుల మధ్య చ.గ.381 లు సరియగు చ.మీ.317.73ర్లు స్థలము అందలి రెల్లు గడ్డి పూరిల్లు, బాత్రూమ్ లెట్రిన్ నెం.1303రు గల కరెంటు సర్వీసు యింటికి సంబంధించిన యావత్తు విశిష్ట సామాగ్రితో. కావున సదరు డాక్యుమెంట్ లో మొదటి పేజి ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మెము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు

మంగళగిరి,
తారీఖు :22-01-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

కౌలు రైతులకు బ్యాంకు రుణాలివ్వాలి

ప్రజాశక్తి - మేడికొండూరు : కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇచ్చి, బ్యాంకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ అన్నారు. కౌలు రైతుల గుర్తింపు గార్డులు బ్యాంకు రుణముల పై మందపాడు గ్రామంలో కౌలు దారురైతుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పంట రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు సిద్దంగా ఉన్నాయని అన్నారు.

నీటి సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - కొల్లిపర

నీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన వేమూరు డిసి ఉపాధ్యక్షులు తోట ఏడుకొండలు కొల్లిపర నీటి సంఘాల అధ్యక్షులు కోట వీరాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం కొల్లిపరలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు మండలంలో చేపట్టాల్సిన ఇరిగేషన్ పనులు వాటి విధి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు ఎన్ఆర్జిఎస్ పథకం ద్వారా పంట కాలలో పోటీ లు వలన ఎటు వంటి ప్రయో జనం లేకపోగా పూడిక తీసిన వెంటనే పూడిపోతున్నాయన్నారు ఆయా గ్రామాల్లో నిర్మించిన చెక్ డాములు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటిని నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రవిబాబు డిఇ దీన దయాల్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) వారి కోర్టు :: బాపట్ల
ఐ.పి. నెం.2/2025

బిట్వీన్:
మన్నేపాటి చంద్రశేఖరరావు .. పిటీషనర్
అండ్
1. అద్దేపల్లి కృష్ణమోహన్
2. వట్టికూటి ఫణికుమార్
3. వెలువోలు ఆనందయ్య
4. వద్రాణం కోటేశ్వరరావు
5. చేబ్రోలు వెంకట్రాయుడు
6. షేక్ అల్లాబక్షి
7. కొండపాటూరి కిషోర్ కుమార్
8. మొలకపల్లి రమాదేవి
9. యరసాని శ్రీరామమూర్తి
10. మిరియాల శ్రీనివాసరావు
11. గుంటూరు సునీతరాణి
12. పడవల వి.వి. ప్రసాద్
13. సూరిసెట్టి శ్రీనివాసరావు
14. ఆలపాటి సాంబశివరావు
15. చదలవాడ శ్రీధర్
16. కొండపల్లి భావనారాయణ
17. షెక్ అజంతుల్ల
18. చుండూరు పున్నారావు
19. మద్దు శ్రీనివాసరావు
20. అరవపల్లి శ్రీనివాసరావు
21. కొత్తమాసు సుబ్బారావు
22. రెడ్డి పిచ్చయ్య
23. మిరియాల అంజలి
24. యాట్రా కోవెల మూర్తి రెడ్డి
25. పారేపల్లి రమేష్
26. జొన్నలగడ్డ ఆంజనేయులు
27. తటవర్తి ప్రతాప్ కుమార్
28. బుర్ల రత్తయ్య
29. కోల్లపూడి మురళి మోహన్
30. కనమర్లపూడి వెంకట నరసింహరావు
31. చామర్తి నాగార్జున
32. అలపర్తి శ్రీనివాసరావు
33. మొహమాటం చక్రవర్తి
34. మామిళ్ళపల్లి మణిపూర్ణ శర్మ
35. తులం వీరేంద్రబాబు
36. షేక్ సుభాని
37. తన్నీరు భవాని శంకరరావు
38. ఇండ్ల సన్నీ డియోల్
39. సిద్దంసెట్టి సాయి కుమార్
40. ఆలపాటి వెంకట సత్యనారాయణ
41. ది ఆఫీషియల్ రిసీవర్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంపౌండ్, గుంటూరు. ..రెస్పాండెంట్స్

పై నెంబర్ పిటిషన్ లో పిటిషనరు గౌరవనీయులయిన ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) వారి కోర్టు, బాపట్లనందు ఐ.పి. నెం.2/2025 ను ఇన్‌సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని పై తెలిపిన రెస్పాండెంట్స్ పైన ఐ.పి.నెం.2/2025 పిటిషన్ దాఖలు చేసినారు. పైన చూపించిన రెస్పాండెంట్స్ గాక పిటిషనరుకు ఎవరయిన బాకీ ఇచ్చి ఉన్న యెడల ది. 20-03-2025 వ తేదీన ఉదయము 10:30 ని"లకు గౌరవనీయులయిన ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) వారి కోర్టు, బాపట్లలో మీరు స్వయముగా కానీ, లేదా అడ్వకేట్ గారి ద్వారాకాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ ను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించుబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వాయిదా: 20-03-2025

మల్లెల ఈరేసు
పిటీషనర్ తరపు న్యాయవాది,
పొన్నూరు.

రుణాలు తీర్చని పోలీసు సిబ్బంది సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు : అప్పులు తీసుకొని చెల్లించని పోలీసు సిబ్బందిని సస్పెన్షన్ చేస్తూ గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ కానిస్టేబుల్, హోంగార్డ్ సస్పెండ్ అయ్యారు. వీరు తమ తోటి సహోద్యోగులు, వివిధ చిట్‌ఫండ్ సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థల వద్ద ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులు తనఖా పెట్టి రుణాలు తీసుకున్నారని, వాటిని తిరిగి చెల్లించకపోవటం వల్ల వీరిని సస్పెండ్ చేశామని ఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరైనా పోలీసు సర్వీసు నియామకాలకు విరుద్దంగా ఆర్థిక పరమైన లావాదేవీల్లో పాల్గొన్నా, మధ్యవర్తిత్వం వహించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

బుర్రిపాలెంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సిని హీరో మహేష్ బాబు దత్తత గ్రామమైన బుర్రిపాలెంలో బుధవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మహేష్ బాబు భార్య, సిని నటి నమ్రతాశిరోద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు ఆంధ్ర హాస్పిటల్స్ డైరెక్టర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.వి రామారావు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఆహారపు అలవాట్లలో తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే శ్వాసకోశ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను చిన్నారులకు వివరించారు. సాధారణ మెడిసిన్, సర్జరీ, ఇఎన్టి, గుండె జబ్బులు, ఎముకల వ్యాధులను పరీక్షించారు. మహేష్ బాబు ఫౌండేషన్ సహాయంతో 52 మంది పిల్లలకి సర్వైకల్ కాన్సర్ రాకుండా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వాక్సిన్ ఇచ్చామన్నారు. క్యాంపు ద్వారా 162 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశామన్నారు. గడిచిన తొమ్మిది ఏళ్లలో 43 క్యాంపులు నిర్వహించినట్లు పత్రికా ముఖంగా తెలియచేసారు. ఈ శిబిరంలో వైద్యులు పవన్, సయ్యద్ ముదసిర్, కిషోర్, అమర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలపర్రులో పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పాలపర్రు గ్రామీణ పశు వైద్యశాలలో పశు ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. గ్రామంలోని పాడి రైతులు వారి పశువులకు గర్భకోశ వ్యాధులు, దూడలకు మరియు గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, పశువులలో వచ్చే సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ శిబిరానికి, ఎంపిటిసి కమ్మ సాంబశివరావు, గ్రామ సర్పంచ్ అన్నలదాసు సునీత , మండల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి నాయుడు శైలజ , పశు వైద్యరాలు శ్రీమతి స్వాతి విమల, పశువైద్య సహాయకురాలు వెంకట సుజాత లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా క్రీడలకు వర్సిటీ క్రీడాకారులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులు ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో పాల్గొనే అర్హతను సాధించారు. వర్సిటీ నుంచి ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరిగిన అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల ఇంటర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పురుషుల ఛాంపియన్షిప్ పోటీల్లో 61 కిలోల విభాగంలో డి .మౌలాలి కాంస్య పతకాన్ని సాధించారు. అలాగే 96 కిలోల విభాగంలో ఎం. అశోక్ 6వ స్థానంలో నిలువగా, 102 కిలోల విభాగంలో జి. కష్ణబాబు నాలుగవ స్థానంలో నిలిచారు. తద్వారా ఖేలో ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించటం జరిగిందని వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్ తెలిపారు. విశ్వవిద్యాలయంలో గతేడాది నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పురుషుల ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కూడా యూనివర్సిటీ జట్టు పాల్గొని 16 స్థానాలలో గెలిచారు. వారిలో తొమ్మిది మంది విద్యార్థుల జట్టు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో తమ ప్రతిభను నిరూపించుకున్నట్లు వెల్లడించారు.

Notice
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (SENIOR DIVISION):: TENALI
E.A.No.321/2024 in E.P.No.60/2021 in O.S.No.321/2006

Between:
Myla Venkata Ratnamma.... Petitioner/DHr
And
Kukkala Sambrajyam....Respondent/ JDr
To,
Kukkala Sambrajyam,W/o. Late Kukkala Subhash Chandra Bose,R/o. Battavari Veedhi, Nazarpet,Tenali,Guntur Dist.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.11-02-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షంగా శ్రీ కోర్టు వారు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:11-02-2025

జె.శివ రామ కుమార్,
పిటీషనరు/ డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
S.O.P No. 3 / 2025

BETWEEN :
Mrs. Yeddu Priscilla,D/o.Late Yeddu Paul, R/o. D.No. 20-34-15, Chinaravuru(V),Tenali(Md), Guntur Dt. ....Petitioner
And
State Bank of India, Guntur Branch, (Branch code:00844),26-1-52,Kannavarithota, Guntur-522004. .... Respondent

పైనెంబరు యస్.ఓ.పి.లోని పిటిషనరు,మేరి విక్టోరియా రాజయ్య గారు జీవించియున్న కాలంలో రెస్పాండెంటు బ్యాంకు వారి వద్ద 1)20-Mar-2002, Receipt No:TA/A1-421555, 2)16-Dec-2002, Receipt No: SD/A66-772554, 3)03-Dec-2002, Receipt No:SD/A66-772364, 4)05-Nov-2002, Receipt No:SD/A66-772007, 5)17-Sep-2002, Receipt No: TN/A1-388210, 6)20-Aug-2003,Receipt No:SD/A71-303664, 7)04-Feb-2004. Receipt No: SD/A79-717325, 8)04-Feb-2004.Receipt No: SD/A79-717326గా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ది.25-11-2009 న మరణించిన దరిమిలా మేరీ విక్టోరియా రాజయ్య తాలూకు డెత్ బెనిఫిట్స్ మొత్తమును రెస్పాండెంటు బ్యాంక్ వారి నుండి పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలుచేయగా సదరు పిటీషను లో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొన వలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తంది. **11-02-2025**కివాయిదావేసినారు.కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు ఆక్షేపణలు ఉన్న వారు పై కోర్టు వారి యెదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

అమర్తలూరి బాబు రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్, పట్టాభి పురం, గుంటూరు.

వృద్ధురాలు ఆత్మహత్యా యత్నం

కాపాడిన ఫిరోజ్‌కు పలువురు అభినందన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కాలువలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వృద్ధురాలిని యువకుడు కాపాడిన ఘటన మండల కేంద్రమైనా ముప్పాళ్ల పెదనందిపాడు బ్రాంచి కెనాల్ వద్ద చోటుచేసుకుంది. నర్సారావుపేటకు చెందిన వృద్దురాలైనా బసిల సీతారావమ్మ కు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె నర్సారావుపేట లోనే కుమారుల వద్ద ఉంటుంది.అంతేకాకుండా మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో సీతారావమ్మకు తమ్ముళ్ళు ఉన్నారు.అప్పుడప్పుడు వారి వద్దకు వస్తూ వెళ్ళుతూ ఉండేది. ఇటీవల కంటికి శుక్లం తీపించుకొని మందులు వాడుకుంటుంది.ఈ క్రమంలో బుధవారం చాగంటివారిపాలెం అని వచ్చిన సీతారావమ్మ ముప్పాళ్ల వద్ద గల పెదనందిపాడు బ్రాంచి కెనాల్ లో దూకింది. అటుగా వెళ్ళుతున్న ముప్పాళ్ల గ్రామానికి చెందిన పఠాన్ ఫిరోజ్ ఖాన్ ఆమెను గమనించి సమయస్ఫూర్తిగా వ్యవహరించి కాలువలో దూకిన సీతారావమ్మను కాపాడాడు. ఆమెను అక్కడ స్తానికులు అడుగగా అనారోగ్యంగా ఉండడం వలన మందులు వాడుతున్నట్లు వాటి వలన తీవ్రమైన తలనొప్పి రావడంతో తట్టుకోలేక ఈ విధంగా ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపింది.విషయం తెలుసుకున్న ముప్పాళ్ల ఎస్ఐ వి.సోమేశ్వర రావు ఆమెను స్తేషన్ కు తరలించి వివరాలు తీసుకుని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించిన ఫిరోజ్ ఖాన్ గ్రామస్తులు అభినందించారు.

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, బాపట్ల.
O.S.No: 107/2020

మధ్యన :
అడపా రామస్వామి రెడ్డి ....వాది
వర్సెస్
కారుమూడి రామకృష్ణారెడ్డి ......ప్రతివాది
టు,
కారుమూడి రామకృష్ణారెడ్డి,
S/o సుబ్బారెడ్డి, Hindu, age about 45 years,
R/o Mettu Nagi Reddy enclave,
Flot No: 304, స్తంభాల గరువు,
Guntur Menicipal Corporation.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. వాది అయిన అడపా రామస్వామి రెడ్డి మీపై ప్రామిసరి నోటు తాలూకు బకాయి. వసూలు నిమిత్తం మీపై పైన తెలిపిన దావా వేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన మీరు నోటిసు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు దావాలో శ్రీ కోర్టు వారు ప్రతివాదికి నోటీసు జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు ది.06-02-2025 తేదీన ఉదయం గం 10-30 గంటలకు కోర్టు వారి ఎదుటు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను.లేనిచో విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయ పరచడమైనది.

వాయిదా తేది :06-02-2025

ఇట్లు
కళ్ళం హరినాథ రెడ్డి,
వాది తరుపు న్యాయవాది,
వివేకానంద కాలని, బాపట్ల.

IN THE HON'BLE COURT OF THE III ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM
O.S. 1108/2024

Between:
Makkapati. Subba Rao **...Plaintiff**
AND
Dhanekula. Narasimha. Rao **...Defendant**

SUMMONS TO THE DEFENDANT

To.
Sri. Dhanekula. Narasimha.
Rao S/o late Appa Rao residing at Chirravuru village & Post, Tadepalli Mandal, Gunturu district.
Phone No: 9963512307.

Whereas the above named plaintiff has filed the suit against you for recovery of ma and other reliefs, as such the Hon'ble Court was pleased to issue summons to through Court and registered post but, you have evaded receiving the summons. You hereby summoned to appear before the Hon'ble Court in person or by a Pleader c instructed to answer the suit on that the **03rd day of February' 2025** at **10:30 A.M** the forenoon. Take notice that in default of your appearance on that day and hour suit will be heard and determined in your absence.

(By Orders of the Hon'ble Court)

KANAKALA.SAMBA MURTHY
ADVOCATE
VISAKHAPATNAM-40
Mobile No: 8333898169

Visakhapatnam
Date: 22-01-2025

ప్రజాశక్తి

గురువారం 23 జనవరి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

సరస్వతి పవర్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మాచవరం మండలంలోని వేమవరం, పిన్నెల్లి గ్రామల్లోని సరస్వతీ పవర్ ప్లాంట్‌కు రిజేస్ట్రేషన్ అయిన 24.84 ఎకరాల భూమికి ఉన్న రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తునట్లు తహశీల్దార్ క్షమారాణి బుధవారం ప్రకటించారు. 2015లో మాచవరం, దాచేపల్లి మండలాల పరిధిలో 1515.90 ఎకరాలను సరస్వతి పవర్ ప్లాంట్ నిర్మాణానికి యాజమాన్యం కొనుగోలు చేసినా ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టలేదు. రెండేళ్ల క్రితం పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం వేమవరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం సరస్వతి భూముల విషయంలో అవకతవకలు ఉన్నాయని ఆరోపించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గతేడాది నవంబర్ 5న మాచవరం మండలం వేమవరానికి వచ్చి సరస్వతి భూముల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని, అది ఎంతో తేల్చాలని అధికారులను ఆదేశించారు. దీనిపై అధికారులు పరిశీలించగా వేమవరంలోని 782 సర్వే నంబర్‌లో 20 ఎకరాలు, పిన్నెల్లిలోని 463-3 సర్వే నంబర్‌లో 4.84 ఎకరాలు భూమిని వెబ్‌ల్యాండ్‌లో పరిశీలించి 24.84 ఎకరాల ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ అయినట్లు గుర్తించారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలతో మాచవరం తహశీల్దార్ క్షమారాణి 24.84 ఎకరాలకు సంభందించి వేమరంలో రెండు రిజిస్ట్రేషన్లు, పిన్నెల్లిలో 4 రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తున్నట్లు చెప్పారు. పిడుగురాళ్ల ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ సురేష్‌బాబు మాట్లడుతూ ఈ 6 రిజిస్ట్రేషన్లు 2015లో జరిగాయని, అప్పుడు ఆన్‌లైన్ వ్యవస్థ లేకపోవడంతో ఈ రిజిస్ట్రేషన్లు జరిగాయని, 2016 సవంత్సరం నుండి ఆన్‌లైన్ అందుబాటులోకి వచ్చిందని చెప్పారు.



రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్ క్షమారాణి

ఖర్చుల వివరాల కోసం కార్యాలయంలోనే ఉంటా

- రూ.9.24 కోట్ల బుడమేరు సాయంపై మేయర్ మనోహర్ నాయుడు ప్రకటన
- కమిషనర్ పులి శ్రీనివాసులుపై మరోసారి అవినీతి ఆరోపణలు

ప్రజాశక్తి-గుంటూరు



బుడమేరు వాగు వరదల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన రూ.9.24 కోట్లకు సంబంధించిన పూర్తి వివరాలను తనకు చూపించాల్సిన బాధ్యత కమిషనర్‌కు ఉందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. ఈ వివరాల కోసం తాను గురువారం ఉదయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నగర పాలక సంస్థలోని తన చాంబర్‌లో అందుబాటులోనే ఉంటానని ప్రకటించారు. ఈ మేరకు మేయర్ బుధవారం జిఎంసిలోని తన ఛాంబర్‌లో విలేకర్లతో మాట్లాడారు. వరద బాధితులకు అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో, కమిషనర్ తమ దృష్టికి తీసుకురాగా వరద బాధితులకు అండగా ఉండాలని కమిషనర్‌కు తానే సూచించామన్నారు. జిఎంసి ఖర్చు చేసిన రూ.9.24 కోట్లపై కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సరైన సమాధానం ఇవ్వకుండా, సభ నుండి వాకౌట్ చేశారన్నారు. బుడమేరువాగు ఘటనపై చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని కమిషనర్‌కు సూచించినా స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి సమావేశం జరగకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. జిఎంసిలో జరిగిన అవినీతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేశామని చెప్పారు. గతనెల డిసెంబర్ 20న కౌన్సిల్ సమావేశం జరిగిందని, అప్పటినుండి ఖర్చుల వివరాలు వెల్లడించాలని కమిషనర్‌ను అడిగినా వారు స్పందించట్లేదని తెలిపారు. నగర ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బులను నగర అభివృద్ధికి వెచ్చించాలని, సదరు నిధులు గోల్‌మాల్ అవుతుంటే వాటిపై ప్రశ్నించే హక్కు తమకు ఉందని అన్నారు. జిఎంసి నుండి విడుదల చేసిన నిధులు అనధికారుల ఖాతాల్లోకి జమైనట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని మేయర్ చెప్పారు.



విలేకర్లతో మాట్లాడుతున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

25, 26 తేదీల్లో కార్మిక, కర్షక నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ రైతుసంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు జగ్జీత్ దల్లేవాల్‌కు మద్దతుగా, రైతు, కార్మిక సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం గుంటూరులో, శనివారం మండల కేంద్రాల్లో నిరసనలు నిర్వహిస్తున్నట్లు రైతుసంఘాల నాయకులు తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని రైతుసంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి కంజుల విఠల్‌రెడ్డి, ఏరువాక రైతు సంఘం నాయకులు రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, నాయకులు ముత్యాలరావు మాట్లాడారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుతూ జరిగే నిరసనల్లో రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న 6వ వార్డు కార్పొరేటర్ పి.సమత

జిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఒక నామినేషన్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ స్థాయి సంఘ ఎన్నికకు బుధవారం 6వ వార్డు కార్పొరేటర్ పి.సమత నామినేషన్ దాఖలు చేశారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల అధికారి, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు నామినేషన్ స్వీకరించారు. జనవరి 16న నోటిఫికేషన్ ఇచ్చామని, ఫిబ్రవరి 3న ఎన్నిక ఉంటుందని ఆయన చెప్పారు. జనవరి 22 నుండి 24 వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఉందన్నారు. మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల అదనపు కమిషనర్ ఛాంబర్‌లో నామినేషన్ దాఖలు చేయటానికి ఏర్పాట్లు చేశామన్నారు.



పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

రూ.కోట్లకు కోట్లు పెండిగ్

- ఆర్థిక బకాయిల సత్వర విడుదలతోపాటు 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలి
- పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ కోరింది. ఈ మేరకు బుధవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరేను నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే ప్రకటించి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలన్నారు. 2023 జులై నుండి అమలు కావాల్సిన 12వ పే రివిజన్ కమిషన్‌పై నేటికి కమిటీని నియమించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయుల 12వ పిఆర్‌సిని 18 నెలల కాలాన్ని కోల్పోవాల్సి వచ్చిందని చెప్పారు. 11వ పిఆర్‌సి బకాయిలు రూ.7384 కోట్లు, డిఎ బకాయిలు రూ.9650 కోట్లు, ఎంప్లాయ్ సరెండర్ లీవ్ రూ.2250 కోట్లు, సిపిఎస్ ఎంప్లాయిస్ బకాయిలు రూ.2500 కోట్లు, ఎపిజిఎల్‌ఐ రూ.950 కోట్లను చెల్లించాల్సి ఉందని వివరించారు. ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రవి, టి.వెంకటేశ్వర్లు, ఆర్.అజయ్ కుమార్, డి.లింగయ్య, పి.ప్రేమ్‌కుమార్, పి.సత్యానందరావు, కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఆప్కాస్‌లో లేనివారికి రూ.21 వేలివ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆప్కాస్‌లో లేని మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ చేర్చి రూ.21 వేలు వేతనం ఇవ్వాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకం కింద విధుల్లోకి తీసుకున్న కార్మికులకు రూ.12 వేలు మాత్రమే ఇస్తే వారి కుటుంబాలు ఎలా గడవాలని అడిగారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తాతపూడి మల్లయ్య, యోహాను, విజయలక్ష్మి, జీవరత్నం నవీన్ ఉన్నారు.





బండ లాగుతున్న ప్రథమ స్థానం సాధించిన వేటపాలెం ఎడ్లజత

ఆరుపళ్ల విభాగంలో విజేతగా వేటపాలెం ఎడ్ల జత

ప్రజాశక్తి - దుర్గి

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల సందర్భంగా మండల కేంద్రమైన దుర్గిలో నిర్వహిస్తున్న ఎండ్ల బండలాగుడు పోటీల్లో భాగంగా బుధవారం ఆరుపళ్ల విభాగంలో పోటీలు జరిగాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలేనికి చెందిన అత్తోట శిరీష శివకృష్ణ చౌదరి అత్తోట రామకృష్ణ చౌదరి ఎడ్ల జత నిర్ణీత సమయంలో 5650 అడుగుల దూరం లాంగి విజేతలుగా నిలిచాయి. విజయవాడకు చెందిన వల్లభనేని మోహన్‌రావు, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోటపాలేనికి చెందిన రామినేని రత్తయ్య చౌదరి కంబైన్డ్ జత 5000 అడుగులతో రెండో స్థానం, తెలంగాణ రాష్ట్రం కోదాడ ఎమ్మెల్యే నలమాధ ఉత్తమ పద్మావతి, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెదపరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డి కంబైన్డ్ ఎడ్ల జత 5000 అడుగులు దూరంతో రెండో స్థానంలో నిలిచాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేయగా న్యాయనిర్ణేతలుగా శ్రీనివాసరావు, బండ్ల ప్రసాద్ వ్యవహరించారు.

నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌కు నడికుడిలో హాల్ట్ ఇవ్వాలి

ప్రజాశక్తి - దాచేపల్లి

నడికుడి రైల్వే జంక్షన్‌లో నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్ట్ కల్పించాలని నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. లింగంపల్లి నుండి తిరుపతికి వెళ్లే నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ నడికుడి జంక్షన్‌లో ఆగటం ద్వారా ప్రయాణికులు రైలులో తిరుపతికి ప్రయాణం చేస్తున్నారని, తిరిగి ఈ రైలు తిరుపతి నుండి లింగంపల్లి వెళ్లే క్రమంలో నడికుడి జంక్షన్లో ఆగకపోవడంతో పల్నాడు ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని పేర్కొన్నారు. దీనిపై ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

ప్రమాదాల నిలయంగా తంగెడ మలుపు

ప్రజాశక్తి - దాచేపల్లి

పట్టణంలోని తంగెడ మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం అద్దంకి నుండి నార్కెట్‌పల్లి హైవేలో తంగెడ మలుపు తిరిగే స్థలం వద్ద తెలంగాణ వైపు వెళ్తున్న లారీని పైనుంచి వస్తున్న మరొక లారీ ఢీకొట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎస్సై సౌందర్య రాజన్ అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఈ ప్రదేశంలో ప్రమాదాలు ఎక్కువైనట్లు ప్రజలు భయ పడుతున్నారు. ఈ మలుపు వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం జరగడంతో పాటు పిడుగురాళ్ల వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా దూసుకొని రావటంతో ఒకేసారి మలుపు తిరిగే సమయంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మలుపు వద్ద నుండి తెలంగాణ రాష్ట్రానికి వెళ్లే మార్గం కావడంతో, ఈ రోడ్డు వెంబడి సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండటంతో వాహనాలు అధికంగా ప్రయాణిస్తున్నాయి. ఈ ప్రాంతంలో స్థలం తక్కువ ఉండటం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.



మాచర్లలో ప్లాసిక్ కవర్ల నిషేధం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించడం ద్వారా పర్యావరణానికి మేలు చేద్దామని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కమిషనర్ వేణుబాబులు కోరారు. పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధంపై వ్యాపారులతో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు మురుగు కాల్వల్లో మురుగు పారుదలకు అడ్డం వస్తున్నట్లు వివరించారు. తద్వారా దోమలు పెరిగి ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవరు భూమిలో కూడ త్వరగా కలిసిపోదన్నారు. అనేక పశువులు ప్లాస్టిక్ కవర్లలోని ఆహారాన్ని కవర్లతో సహ తిని మరణిస్తున్నట్లు చెప్పారు. ఇళ్ళ వద్ద కూడ ప్రజలు తడి చెత్త, పొడి చెత్తగా మున్సిపల్ వర్కర్స్‌కు ఇస్తే వాటిని క్లియర్ చేయటం సులువుగా ఉంటుందన్నారు. ప్రజలు కూడా గుడ్డ సంచి, జ్యూట్ సంచులు వాడాలని సూచించారు. పట్టణంలో 130 మంది వర్కర్స్ రోజుంతా పని చేస్తు రోజుకి 20 టన్నులు వ్యర్థాలు తొలగిస్తున్నట్లు తెలిపారు. టి గ్లాసులు, వాటర్ గ్లాసులు కూడ వాడవద్దని హెచ్చరించారు. మున్సిపాలిటికి ఆస్తిపన్ను, నీటి పన్ను తదితర ద్వారా రూ.6 కోట్ల ఆదాయం వస్తోందని, ప్రతినెలా సిబ్బంది జీతాలు, కరెంట్ బిల్లులు తదితరాలకు రూ.50 లక్షలు ఆవుతుందన్నారు. ఆస్తి పన్నును తక్కువగా కడుతున్న వారిని గుర్తించి తాను వచ్చిన 3 నెలల్లో రూ.30 లక్షల పన్నులు పెంచినట్లు తెలిపారు. పట్టణంలో ఇటువంటి అసెస్‌మెంట్స్ ఇంకా 1200 పరిశీలన చేయాల్సి ఉందన్నారు. ప్రజలంతా పన్నులు చెల్లిస్తే విద్యుత్ బకాయిలు రూ.7 కోట్లు, కాంట్రాక్టర్సరు రూ.2 కోట్లు చెల్లింపులు సులువు ఆవుతాయన్నారు. ఎఇ గౌతమి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్ లోపు సింగల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వాడితే పెనాల్టీలు వేస్తామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వ్యాపార సంఘాల ప్రతినిధులు టి.సాంబశివరావు, కె.గాలేశ్వరరావు, డి.వెంకటశేషు, కె.వీరాంజనేయులు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ పోలూరి నరసింహారావు

టిడిపిలోకి మరో నలుగురు కౌన్సిలర్లు

ఎవరొచ్చినా అక్కున చేర్చుకుంటాం : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



కౌన్సిలర్లును పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు తదితరులు

ప్రజాశక్తి - వినుకొండ

రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన తరుణంలో ఉన్నామని, పార్టీలో చేరేవారందర్నీ అక్కున చేర్చుకుంటామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు అన్నారు. వైసిపికి చెందిన నలుగురు కౌన్సిలర్లు బుధవారం స్థానికి టిడిపి కార్యాలయంలో టిడిపిలో చేరారు. గత స్థానిక ఎన్నికల్లో 32 వార్డులకుగాను వైసిపి 28 స్థానాలు, టిడిపి 4 స్థానాలు గెలవగా శాసన సభ ఎన్నికలకు ముందు ఇద్దరు కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. ఇప్పుడు 4, 11, 20, 11 వార్డుల కౌన్సిలర్లు అయిన మహదేవ జమున ఇందుమతి, క్రిష్టం బ్రహ్మయ్య, నంది అంజలి, గర్రె శ్రీనివాసరావు చేరడంతో కౌన్సిల్లో టిడిపి బలం 10కి పెరిగింది. వీరితోపాటుమాజీ కౌన్సిలర్ పులిపాటి రామారావు, నంది నరసింహారావు, 2వ సచివాలయం మహిళా కన్వీనర్ లక్ష్మీసామ్రాజ్యం, గోళ్ల రాజులు, దొంతు ఆంజనేయులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రామలింగేశ్వరస్వామి ఆలయం, ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, శాశ్వత తాగునీటి పథకానికి పరిష్కారం చూపిస్తామని, స్టేడియం, షాదీఖానా, పార్క్, టిటిడి కళ్యాణమండపం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆయుబ్‌ఖాన్ పాల్గొన్నారు.

26న ఖోఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపికలు


ప్రజాశక్తి - నకరికల్లు

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా ఖోఖో జట్టు ఎంపికను 26న చేపడతామని ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో అసోసియేషన్ సెక్రటరీ చింతా పుల్లయ్య బుధవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చేనెల 7 ,8, 9 తేదీల్లో ప్రకాశం జిల్లాలో రాష్ట్రస్థాయి మహిళల, పురుషుల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా జట్టు ఎంపికను నకరికల్లు జెడ్‌పి పాఠశాలలో 26న మధ్యాహ్నం నుండి ఎంపిక చేస్తామని, ఎంపికయ్యే వారికి వయోపరిమితితో సంబంధం లేదని, ఆధార్ కార్డు తెచ్చుకోవాలని, మరిన్ని వివరాలకు 9866925108 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్‌కు అంతర్జాతీయ అవార్డు




ప్రజాశక్తి - వినుకొండ : అమలాపురం కోనసీమ చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ చిత్రకళా బ్రహ్మోత్సవాల అవార్డుల కార్యక్రమంలో వినుకొండకు చెందిన వజ్రగిరి జెస్టిస్, అంతర్జాతీయ చిత్రకళా ప్రథమ బహుమతి, భారత చిత్రకళారత్న బ్రహ్మోత్సవ్ అవార్డు, బ్రహ్మోత్సవ్ ఆర్ట్ లెజెండ్ అవార్డు అందుకున్నారు. సుంకర చలపతిరావు సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జెస్టిస్‌ను పలువురు శుభాకాంక్షలు తెలిపారు.









ఇసుక తవ్వకాల దరఖాస్తులపై

15 రోజుల్లో తనిఖీలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఇసుక త్రవ్వకాల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను పదిహేను రోజుల్లోగా సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు పూర్తిచేసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ అమోదానికి ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవస రాలకు అనుగుణంగా సత్వరమే ఇసుకను అందించేందుకు నిబంధనల ప్రకారం ఇసుక త్రవ్వకాల అనుమతుల మంజూరుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 17 ఎకరాల పట్టభూముల్లో, 4.93 హెక్టార్ల ప్రభుత్వ భూముల్లో ఇసుక తవ్వకాలకు చేసుకున్న దరఖాస్తులను కమిటీలో అమోదం తెలిపారు. వీటికి సంబంధించి పర్యావరణ అనుమతులు వచ్చిన వెంటనే త్రవ్వకాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా 70 ఎకరాల్లో ఇసుక త్రవ్వకాల కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సకాలంలో పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి వెంకటసాయి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి , జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా పంచాయితీ అధికారి బీఎన్ఎన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి - చేబ్రోలు, కొల్లిపర

యుటిఎఫ్ పొన్నూరు ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్స్ మరియు ప్రజా సంఘాలు బలపరచిన కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల పి డి ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం పొన్నూరు యు టి ఎఫ్ కార్యాలయము బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కె ఎస్ లక్ష్మణరావు ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదరించాలని లక్ష్మణరావు కోరారు. అన్ని రంగాల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కళాధర్ జిల్లా సహాధ్యక్షులు జి వెంకటేశ్వరరావు , రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం హనుమంతరావు , సీఐటీయూ నాయకులు డి లక్ష్మి నారాయణ , రమేష్ తదిత˘రులు పాల్గొన్నారు. కొలిపరలో బుధవారం కేసు లక్ష్మణరావు గెలుపు కోరుతూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు

కెఎస్ లక్ష్మణరావుకు ఆటో డ్రైవర్స్ యూనియన్ మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికుల సమ స్యల పరిష్కా రానికి జరిగే పోరాటాలకు నిత్యం అండగా నిలుస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరా వును రానున్న గుంటూరు -కృష్ణా జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో తిరిగి గెలిపించాలని గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ విజ్ఞప్తి చేశారు. బుధవారం గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ల సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాల్లోని గ్రాడ్యుయేట్ ఓటర్లు లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి, నాయ కులు గంగాధర్, శ్రీని వాసరావు, సుభా ష్, శంకర్, రఘు పాల్గొన్నారు.



యుద్ధప్రాతిపదికన ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్న దృష్ట్యా, పనుల వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అరండల్‌పేట, బ్రాడిపేటలో రోడ్లమీద ఆక్రమణలను యుద్ధప్రాతిపదిన తొలగించాలని, రోడ్ల మరమ్మతులను చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారుల్ని ఆదేశించారు. బుధవారం కమిషనర్ అరండల్ పేట 1వ లైన్, బ్రాడీపేట 1, 4వ లైన్. లాడ్జి సెంటర్ నుండి బ్రాడీపేట వైపుగా కంకరగుంట ఆర్‌యుబికి వచ్చే మార్గం, డొంక రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రధానంగా డొంకరోడ్, బ్రాడీపేట, అరండల్ పేటల్లోని రోడ్లు ఆక్రమణలతో, పలు భవనాలు రోడ్ మీదకు ర్యాంప్‌ల ఏర్పాటు చేయటంతో కుచించుకుపోయాయని, పట్టణ ప్రణాళిక అధికారులు యుద్ధప్రాతిపదికన తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణలు తొలగింపు వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ రమేష్ బాబు, ఏసిపిలు రెహ్మాన్, మల్లికార్జున, ఎస్ఎస్ సోమశేఖర్, టిపిఎస్ లు, ఏఈఏలు, శానిటరీఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్రైవర్ల అప్రమత్తతో సుఖప్రయాణం

ప్రజాశక్తి-గుంటూరు :ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందని గుంటూరు జిల్లా ఉపరవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో బుధవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీతారామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ర్యాష్‌డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలలో పనిచేసే డ్రైవర్లు మరింత అప్రమత్తతో పాటు పరిమితికి మించి విద్యార్థులను బస్సు లోపలికి అనుమతించకూడదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూగానీ, అధిక వేగంతో బస్సులను నడపకూడదన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డ్రైవర్లందరూ మెడికల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. బస్సు రన్నింగ్‌లో విద్యార్థులను ఎక్కడం, దిగడానికి అనుమతించుకూడదని చెప్పారు. ఈసందర్భంగా ఉత్తమంగా డ్రైవింగ్ చేస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ డ్రైవర్లను సన్మానించారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, తెనాలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు టి.రాఘవరావ్, మధుసూదన్‌రావ్ పాల్గొన్నారు.

హోరాహోరీగా భాష్యం క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి -గుంటూరు

పోటీతత్వాన్ని పెంచుకుని జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నప్పుడు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. బుధవారం భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో భాష్యం రామసేతు క్యాంపస్ సమీపంలోని జెఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో భాష్యం ప్రీమియర్ లీగ్ సెంట్రల్ లెవల్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ - బిపిఎల్ 2024-25లో భాగంగా జరుగుతున్న క్రికెట్ పోటీలు మూడో రోజు హెూరాహెూరీగా సాగాయి. ఉదయం ప్రిలిమినరీ మ్యాచ్ లోగుంటూరు గ్లాడియేటర్స్-1 జట్టు, హైదరాబాద్ హరికేన్స్-1 జట్టుతో తలపడగా గుంటూరు గ్లాడియెటర్స్-1 జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం క్వార్టర్స్ ఫైనల్స్ మ్యాచ్ లో వెస్ట్ గోదావరి వారియర్స్ తో గుంటూరు గార్డియెన్స్-2 జట్టు తలపడగా వెస్ట్ గోదావరి వారియర్స్ జట్టు విజయం సాధించింది. పోటీల్లో గెలుపొందిన జట్టుకు చైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ పాల్గొన్నారు.



అక్షయ విద్యార్థుల ప్రతిభకు బహుమతులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అక్షయ విద్యాలయంలో సంస్కార భారతి గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన వివిధ పోటిలలో అక్షయ విద్యార్యులు ప్రతిభను కనపరచి పలు బహుమతులు అందుకున్నారు. కూచిపూడి నృత్యం, రంగవల్లులు, విచిత్ర వస్త్రధారణ, వ్యాసరచన పోటీలు, గీతాలాపన తదితర పోటీల్లో పలు పాఠశాలల విద్యార్థులతో పోటీ పడి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ సాగర జ్యోతి తెలిపారు. విజేతలైన విద్యార్థులను అక్షయ విద్యాలయం చైర్మన్ వెలగ రాఘవయ్య చౌదరి తదితరులు అభినందించారు.



బుర్రి కుమార్‌రాజుకు ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు : కవి, రచయిత, జిల్లా రచయితల సంఘం కార్యదర్శి బుర్రికుమార్ రాజుకు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం అందచేశారు. విజయవాడలోని విజయవాడలోని కౌత పూర్ణానంద్ విలాస్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, బోయి భీమన్న సాహిత్య నిధి చైర్ పర్సన్ బోయి హైమావతి, ఏపీఎస్ పిఎఫ్ కమాండెడ్ డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి తదితరుల చేతుల మీదుగా కుమార్‌రాజుకు అవార్డు అందచేశారు.



యురియా కొరతను నివారించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు, కాకుమాను మండలాలలో యూరియా కొరత నివారించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు కోరారు. కాకుమాను సొసైటీ, పెదనందిపాడు డీసీఎంఎస్ ఎరువుల కేంద్రాలను రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్రతో కలిసి పరిశీలించారు. కాకుమాను లో వారం రోజుల నుంచి యూరియా స్టాక్ లేదని రైతులు వారి దృష్టికి తీసుకువచ్చారు. పెదనందిపాడులో యూరియా రోజు మార్చి రోజు స్టాకు వస్తున్నా వెంటనే అయిపోతుందని రైతులు తెలిపారు. ప్రస్తుతం మొక్కజొన్న, మిరప పొలాల తడుపులు ప్రారంభమయ్యాయని, ఎరువులు అవసరం ఎక్కువగా ఉంటుందని, దానికి తగ్గట్టుగా ఎరువులు అందించాలని రైతులు కోరారు. యూరియా కొరత కారణంగా ప్రైవేటు వ్యాపారస్తులు అధిక ధరలకు యూరియా అమ్ముతున్నారని రైతులు తెలిపారు. శివరావు మాట్లాడుతూ రైతుల వినియోగానికి అనుగుణంగా వెంటనే సొసైటీలలో యూరియా తెప్పించాలని కోరారు. ప్రైవేటు వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు.

ఎఎన్‌యు, థాయిలాండ్ వర్సిటీ మధ్య ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, థాయిలాండ్ లోని మేజో యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని బోటనీ, మైక్రోబయాలజీ విభాగాధిపతి ఆచార్య కే. మల్లికార్జున తెలిపారు. థాయిలాండ్ లోని మేజో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ రెన్యువబుల్ ఎనర్జీ విభాగంతో ఏఎన్యూ మైక్రో బయాలజీ విభాగం పరస్పర సహకారాన్ని అందించుకుంటాయని పేర్కొన్నారు. అధ్యాపకుల మార్పిడి, బోధన, పరిశోధన, ఇతర పునరుత్పాదక శక్తి వనరుల సాంకేతిక వినిమయం, ఆసియా ఖండంలో ప్రజల మధ్య శాంతి కొరకు కలిసి పనిచేయాలని ఈ అవగాహన ఒప్పందంలో నిర్ణయం తీసుకున్నట్లు మల్లికార్జున వివరించారు. ఈ సందర్భంగా మేజో యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రమేష్ ప్రభు, ప్రొఫెసర్ యువ లే విశ్వవిద్యాలయంలోని వృక్ష జీవశాస్త్ర విభాగాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విసి ఆచార్య కే .గంగాధర రావు సమక్షంలో ఎం ఓ యు పత్రాలను మార్చుకున్నారు.

వివిధ పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా సంస్కార భారతి వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, మిమిక్రీ, ముగ్గుల పోటీలు, డాన్స్, దేశభక్తి గీతాల పోటీలలో ప్రతిభ చూపి తమ స్కూల్ విద్యార్థులు అనేక బహుమతులు గెలుపొందారని స్థానిక రామిరెడ్డినగర్‌లోని గీతాంజలి హైస్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ తెలిపారు. బుధవారం గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో అభినందించారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ షేక్.షాంషాద్‌భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వైవి ఆంజనేయులుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఘనంగా వైవి ఆంజనేయులు జన్మదిన వేడుకలు


ప్రజాశక్తి-గుంటూరు

చలపతి విద్యా సంస్థల చైర్మన్ యలమంచిలి వీరాంజనేయులు 67వ జన్మదిన వేడుకలు బుధవారం లాంలోని చలపతి ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ఎన్నో విద్యాసంస్థలను స్థాపించి, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చిన విద్యాదాతఅని కొనియాడారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల 2023-24 విద్యా సంవత్సరానికి వందశాతం హాజరు ఉన్న విద్యార్థులకు నగదు బహుమతి తోపాటు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చలపతి విద్యాసంస్థల సెక్రటరీ వై.సుజిత్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవి ఆంజనేయులు జీవిత చరిత్రను నాటక రూపంలో చలపతి ఫార్మసీ విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం కేక్ కట్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

జైన్ కాలేజీ అధ్యాపకురాలికి సావిత్రిబాయిపూలే అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అధ్యాపకులను పురస్కారాలు ఇచ్చి గౌరవించడం ఎంతో గొప్ప విషయమని మహావీర్ మెమోరియల్ జైన్ డిగ్రీ కాలేజి సెక్రటరీ అండ్ కరస్పాండంట్ షాలలిత్ కుమార్‌జైన్ అన్నారు.కళాశాల కంప్యూటర్స్ విభాగం అధ్యాపకురాలు కిలారి పద్మలతకు సౌత్‌ఎర్న్ ప్రవేట్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారు సావిత్రిబాయి పూలే జాతీయ ప్రతిభా పురస్కారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా సెక్రెటరీ షాలలిత్‌కుమార్, ప్రిన్సిపాల్ అంజయ్య, ఇంటర్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, అద్యాపకులు అభినందనలు తెలిపారు.



పద్మలతను అభినందిస్తున్న కాలేజి సెక్రెటరీ

తెగుళ్లతో రైతాంగం అప్రమత్తం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
మండలంలో పంటలను ఆశించిన నల్లతామర పురుగులను గుర్తించామని.. వాటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మారెడ్డి సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కొత్తపల్లి, జమ్మలమడక గ్రామాల్లో వ్యవసాయాధికారులు పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమైన ఏవో లక్ష్మారెడ్డి పలు సూచనలు అందించారు.

నాదెండ్ల : మండలంలోని సాతులూరు, గొరిజవోలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం నుంచి శివకుమారి పాల్గొన్నారు. మొక్కజొన్న, వరి, శనగ, కంది పంటలలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

రాజుపాలెం: మండలంలోని నెమలిపురి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి క్షేత్ర సందర్శనలో భాగంగా మండల వ్యవసాయాధికారి పి.వెంకట నరసయ్య మాట్లాడుతూ వరిలో అక్కడక్కడ ఉల్లికోడును గమనించినట్లు చెప్పారు. ఈ పురుగు నారుమడి దశ నుంచి పిలక దశ వరకు నష్టపరుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు నివారణ చర్యలను సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్‌కె ముస్తాక్, డి.భవాని, రైతులు పాల్గొన్నారు.

యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సరిత క్షేత్ర స్థాయిలో రబీ సీజన్లో సాగు చేస్తున్న శనగ పైరును పరిశీలించారు. శనగ పైరుకు అక్కడక్కడ ఎండు తెగులు ఆశించడంతో నివారణ చర్యలను సూచించారు.

అచ్చంపేట : మండలంలోని చింతపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు మిరప పంటలను పరిశీలించారు. నల్ల తామర ఉన్నట్లు గుర్తించి, రైతులకు నివారణోపాయ చర్యలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపాలెంలో ప్రకృతి సాగు పరిశీలన

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలన
ప్రజాశక్తి-బెల్లంకొండ: మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్న క్షేత్రాలను ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ఆర్గనైజర్ సీనియర్ ఆపరేటర్ స్పెషలిస్ట్ కె.విజయసాగర్ బృందం బుధవారం పరిశీలించింది.

జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి ప్రకృతి వ్యవసాయం విధానంపై బృంద సభ్యులకు వివరించారు. కె.జ్యోతి ఏటీఎం క్షేత్రంలో పండిస్తున్న 27రకాల కూరగాయ పంటలను పరిశీలించారు.

అంజిరెడ్డి హాస్పిటల్‌కు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌కు క్వాలిటీ కౌన్సిలింగ్ ఆఫ్ ఇండియా 'నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్' క్వాలిటీ సర్టిఫికెట్ ప్రదానం చేసినట్లు ఎండి డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ క్లినికల్, నాన్ క్లినికల్, డయాగ్నోస్టిక్, లేబరోటరీ నిర్వహణతోపాటు అన్ని విభాగాల్లో మెరుగైన విధానాలు అవలంబిస్తున్నట్లు ఈ గుర్తింపునిచ్చారని వివరించారు. జాతీయ స్థాయిలో క్వాలిటీ సర్టిఫికెట్ రావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి పల్నాడు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎందరో పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - వినుకొండ
ఆపదలో ఉన్నవారికి తక్షణ సాయం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో అధికార యంత్రాంగం పని చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం వనికుంటలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను బుధవారం ఆయన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి పరామర్శించారు. అగ్నిప్రమాదంలో సర్వం పోగొట్టుకున్న ఆంజనేయులు, షేక్ నన్నేసాల పూరిళ్లు ఆహుతయ్యాయి. బాధితులను పరామర్శించిన ఆయన.. శివశక్తి ఫౌండేషన్ తరఫున రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు వంట సామగ్రి, నిత్యావసర సరకులు, బియ్యం, దుస్తులు అందించారు. అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు శాశ్వత ఇళ్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తరఫున అందించాల్సిన ఆర్థిక సాయాన్ని త్వరగా అందజేయాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు.

లెప్రసీ వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - క్రోసూరు
కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు క్రోసూరు మండలంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు మహమ్మద్ షాద్, ధనుష్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి, సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చని చెప్పారు.

ఆయుష్మాన్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
రొంపిచర్ల మండలంలోని వీరవట్నం, వడ్లమూడివారిపాలెం గ్రామాలలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది పనితీరును, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గర్భిణుల నమోదు తదితరాలపై ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జగన్ పాల్గొన్నారు.

అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి బెల్లంకొండ
బెల్లంకొండ మండల కేంద్రంలో ఉల్లాస్ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వయోజన విద్య సూపర్వైజర్లు పాల్గొని టీచర్లకు, వీవోఎల్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీఎం ఉష్మశ్రీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్‌మన్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని కోరారు. అనంతరం వయోజన విద్యపై వెలుగు కార్యాలయంలో సమీక్షించారు. వయోజన సూపర్వైజర్ రవి, ఎంపీడీవో హనుమారెడ్డి, వెలుగు సీసీలు మల్లేశ్వరి, సైదా బ్రహ్మం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట్ల భూ సమస్యలకు పరిష్కారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
కూటమి ప్రభుత్వ హయాంలో లింగంగుంట్ల అగ్రహారం భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం లింగంగుంట్ల గ్రామ రైతులతో కలిసి కలెక్టరేట్‌లో సంయుక్త కలెక్టర్ సూరజ్‌ను కలిశారు. అనంతరం విలేకరులతో అరవిందబాబు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న 1,700 ఎకరాల లింగంగుంట్ల భూములకు ప్రస్తుతం రాష్ట్రంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో పరిష్కారం లభిస్తున్నట్లు తెలిపారు. పీఠాధిపతులతో చర్చించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం త్వరలో జరగబోతుందన్నారు. ఉగాది నాటికి అగ్రహారం భూములను రైతులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు పీఠాధిపతులు అంగీకరించినట్లు తెలిపారు.





రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -దాచేపల్లి
జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లా గురజాల సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గురజాల డీఎస్పీ జగదీష్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. పట్టణంలోని మాచర్ల క్రాస్ రోడ్డు వద్ద నుంచి తంగెడ రోడ్డు వరకు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలు వీధినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. ప్రజలంతా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో దాచేపల్లి సిఐ భాస్కర్, ఎస్సైలు పాపారావు, సౌందర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.



సీజీఆర్ఎఫ్‌తో విద్యుత్ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల
విద్యుత్తు సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకే సీజీఆర్ఎఫ్ నిర్వహిస్తున్నట్లు ఫోరం ఛైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. రాజుపాలెం మండలంలోని కొండమూడు గ్రామంలో ఉన్న విద్యుత్తు సంస్థ కార్యాలయంలో బుధవారం విద్యుత్తు అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల నుంచి 34 ఫిర్యాదులు స్వీకరించారు. పల్నాడు జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ డాక్టర్ పి.విజయ్ కుమార్ మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.సింగయ్య, పిడుగురాళ్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.నాగ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'నిబంధనల ప్రకారం రుణ మంజూరు'

ప్రజాశక్తి -దాచేపల్లి
డ్వాక్రా విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లు రుణాల మంజూరు, రికవరీలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వెలుగు దాచేపల్లి ఏపీఎం రవికుమార్ తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రికార్డుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో వెలుగు సీసీలు వెంకటేశ్వర్లు, మురళీమోహన్, మండల సమైఖ్య అధ్యక్షురాలు కటికల సునీత తరితరులు పాల్గొన్నారు.

నరుకుళ్లపాడులో రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి
అమరావతి మండలంలోని నరుకులపాడు గ్రామంలో బుధవారం భూమి పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్టు ప్రారంభమైంది. తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, మండల సర్వేయరు భాగ్యలక్ష్మి, గ్రామ సర్వేయర్ గోపి, రెవెన్యూ సిబ్బంది తొలుత ర్యాలీ నిర్వహించారు. భూమి పునర్వ్యవస్థీకరణ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి నిర్వహణ వ్యవస్థను సక్రమంగా తీసుకువచ్చేందుకు ముఖ్యమైన మార్పులు చేపట్టిందని చెప్పారు. ఆధునాతన టెక్నాలజీ ఆధారంగా భూమి పునర్వ్యవస్థీకరణ (రీసర్వే) కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి భూమి యజమానికి స్పష్టమైన సరిహద్దులు, పక్కా రికార్డులు అందించడమే లక్ష్యమన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు అవివేకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
రాజ్యాంగబద్ధమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నరసరావుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అమిత్‌షాపై చట్టపరమైన చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట
పట్టణంలో ఎలాంటి అనుమతులూ లేకుండా ఏర్పాటు చేస్తున్న లే అవుట్లను వెంటనే నిలిపివేయాలని అధికారులకు తగు సూచనలు చేసినట్లు శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం పండరీపురంలోని తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలను మోసం చేయడమే కాక, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. కన్వర్షన్ చేయకుండా వ్యవసాయ భూమిలో ఎటువంటి అనుమతులూ పొందకుండా వేసిన లేఅవుట్లపై అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి - వినుకొండ
డాక్టర్ ఎంవీ రెడ్డి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక వెల్లటూరు రోడ్డులోని శర్మ పాఠశాలలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మంగళ, బుధవారాల్లో నిర్వహించారు. ఈ శిబిరాన్ని శర్మ స్కూల్ కరస్పాండెంట్, డైరెక్టర్ వి.వి శర్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.

నేడు మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- మాచర్ల
నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు తెలిపారు. పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్, వెంకటేశ్వర హాల్ సెంటర్, గోదావరి బ్యాంక్, శ్రీనివాస మహల్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, జెండా చెట్టు సెంటర్, బస్టాండ్ సెంటర్, రైల్వే గేట్ సెంటర్, నెహ్రూనగర్ టిడిపి పార్టీ ఆఫీస్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లను ఎమ్మెల్యే జూలకంటి కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

శివారు భూములకూ సాగునీరందించాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు
నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని అమరావతి మేజర్ కాలువ కింద శివారు భూములకూ సాగు నీరు అందించాలని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కోరింది. ఈ మేరకు వేదిక కన్వీనర్ డి.శేషారావు బుధవారం పెదకూరపాడు తహసీల్దార్ డానియల్‌కు వినతిపత్రం అందించారు. బుచ్చియ్య పాలెం, రామాపురం, అబ్బరాజుపాలెం మైనర్ కాలువల కింద భూములకు నీరు అందడం లేదన్నారు. మునుగోడు కాలువ కింద గారపాడు, హుస్సేనగరం, లగడపాడు గ్రామాల పరిధిలో ఉన్న భూములు బెట్టకు వచ్చిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ అంకమ్మరావు, సుభాని, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



24న చేనేత కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మంగళగిరి
చేనేత కార్మికులకు ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 24న ఏడీ కార్యాలయాల వద్ద ధర్నా చేపడుతున్నట్లు బుధవారం పేర్కొన్నారు.

ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-తెనాలి
పట్టణంలో ప్రాధాన్యక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. బుధవారం స్థానిక 32వ వార్డు యడ్లలింగయ్య కాలనీలో రూ.51.97 లక్షల అంచనా వ్యయంతో సీసీ రహదారుల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, వార్డు నాయకులు మట్లపూడి రాజేశ్వరరావు, మున్సిపల్ ఇంజినీర్ ఆకుల శ్రీనివాసరావు, ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి
జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఏఆర్‌టీ సెంటర్లో చికిత్స పొందుతున్న 50 మంది హెచ్ఐవీ బాధితులకు సర్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు, సబ్బులు వంటి నిత్యావసరాలను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్య వాణి పాల్గొని, కిట్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ లీలా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం దుర్వినియోగం'

ప్రజాశక్తి-మంగళగిరి
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అన్నదమ్ముల్లా కలసిమెలసి.. తమ హక్కుల పరిరక్షణకు, అంతిమంగా రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టాన్ని దుర్వినియోగపరిచేలా అక్రమంగా వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ, మైనారిటీ వర్గాల వారిపై ప్రయోగించడం అన్యాయమన్నారు. బుధవారం మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 25న క్రిస్మస్ రోజున గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మాచవరం గ్రామంలో జరిగిన ఘటనను ఉదహరించారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి శివరాం బాబాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకారాం గోపాల్ గౌడ్, గుంటూరు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తుళ్లూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ క్రీడలో ఎన్నారై విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-తెనాలిరూరల్
హ్యాండ్ బాల్ క్రీడలో ప్రతిభ కనబర్చిన తెనాలి ఎన్నారై జూనియర్ కళాశాల విద్యార్థి అద్దంకి రాజ్ పాల్ ను కళాశాల యాజమాన్యం బుధవారం ఘనంగా సత్కరించింది. ఇటీవల తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివన్నారాయణ తెలిపారు.

వేగం కంటే ప్రాణం మిన్న



ప్రజాశక్తి-మంగళగిరి
వేగం కంటే ప్రాణం మిన్న అని.. నిర్లక్ష్యంతో వాహనాలు నడపవద్దని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ, ఆర్టీవో బి.సత్యనారాయణ ప్రసాద్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళగిరి మోటారు వాహనాల తనిఖీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈద్గా గౌతమ్ బుద్ధ రోడ్డు వద్ద ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని, నాలుగు చక్రాల వాహనదారులు సేఫ్టీబెల్ట్‌ను ఉపయోగించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ సీఐ డి.వినోద్ కుమార్, మోటార్ వాహనాల తనిఖీ అధికారులు పి.పవన్ కుమార్, వి.బాలకృష్ణ, జె.అనిల్ కుమార్, ఎస్సైలు వి.శ్రీహరిబాబు, సిహెచ్ వెంకట్ పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి
దుగ్గిరాల : శీతాకాలంలో తెల్లవారుజామున పొగ మంచు ఎక్కువగా ఉండే సమయంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని కోనేరు లక్ష్మయ్య ఇంజినీరింగ్ కాలేజీ సైన్స్ అధిపతి డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా యూనివర్సిటీ విద్యార్థులు మండల కేంద్రం దుగ్గిరాలలో తెనాలి-విజయవాడ రహదారిపై వాహనదారులకు అవగాహన కల్పించారు. బీఎస్సీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి నుంచి ఉదయం 8 గంటల వరకు అత్యవసర సమయంలో తప్ప ప్రయాణాలు చేయరాదని చెప్పారు. వేగం 50 కిలోమీటర్లకు మించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగ అధిపతి కెఆర్ఎస్ ప్రసాద్, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, నందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
రాష్ట్ర ప్రభుత్వమే ఏసీసీ కార్మికుల సమస్యను బాధ్యత వహించి పరిష్కరించాలని, లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, సిఐటియు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరగ వెంకటేశ్వరరావు, వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలను ప్రజా సంఘాల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా లోకేష్ ఎసిసి కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా జోక్యం చేసుకోవాలని కోరారు. ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. 12 శాతం వడ్డీతో సహా సుమారు రూ.43 కోట్లు కార్మికులకు చెల్లించాలని కోర్టు తీర్పులిచ్చాయని గుర్తు చేశారు. పాలక పక్షాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం అన్యాయమన్నారు. ఈ దీక్షల్లో ఎం.శారద, బి.శివకుమారి, రమణ, బి.నవనీతం, ధనలక్ష్మి కూర్చొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన మహారాష్ట్ర బృందం



ప్రజాశక్తి-తెనాలి
మండలంలోని ఎరుకలపూడిలో ప్రకృతి వ్యవసాయ సాగును మహారాష్ట్ర బృందం బుధవారం పరిశీలించింది. ముంబై వ్యవసాయ శాఖ కార్యదర్శి ప్రశాంత్ పింపుల్, దత్తాత్రేయ, మహారాష్ట్ర వ్యవసాయ శాఖ జెడి గౌసాని, వ్యవసాయ అధికారుల బృందం రవీంద్ర మానె, సలీల్ కుమార్ జైన్, కన్సల్టెంట్ నేహ పాటిల్ తదితరులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు విజయలక్ష్మి, రంగయ్య వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. మొక్కజొన్న క్షేత్రాన్ని సందర్శించి గట్లపై ఉన్న వివిధ రకాల జీవవైవిధ్య పంటలపై, పెట్టుబడి, వ్యయాల గురించి ఆరా తీశారు. స్వచ్ఛ ఆహార ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించి నిర్వాహకులు మీసాల రామకృష్ణ అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం కొల్లిపర మండలంలోని నామిని రోశయ్య బహుళ పంటల క్షేత్రాన్ని సందర్శించారు. భూమి భారతిలోని వివిధ రకాల దేశవాళీ రకాల విత్తనాలు, మార్కెటింగ్ పద్ధతులు, ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి, వ్యవసాయం డిప్యూటీ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు, ఏడీఏ శ్రీనివాస్, ఏవో శివ ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులైన కౌలురైతులకు పంట రుణాలు



ప్రజాశక్తి - పెదనందిపాడు
అర్హులైన కౌలు రైతులందరికీ పంట రుణాలు అందజేస్తామని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ శివకుమారి తెలిపారు. బుధవారం మండలంలోని పాలపర్రు గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. శనగ, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివకుమారి, కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సూచనలు మేరకు కౌలు రైతు కార్డు ఉండి, భూ యజమాని రుణం తీసుకోకుండా ఉన్న కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి మాట్లాడుతూ శనగ పంటలో కుంకుమ తెగులు రాకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

కౌలు రైతులకు రుణాలపై అవగాహన
తుళ్లూరు : మండల పరిధిలోని పెదపరిమిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయాధికారి శ్రీ రంజని మాట్లాడుతూ రైతులు అపరాలు, ఇతర పంటల సాగు వివరాలను ఈ - పంట యాప్‌లో నమోదు చేసుకొని ఈకేవైసీ చేయించు కోవాలని కోరారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల జాయింట్ సెక్రటరీ పార్థసారథి అన్నారు. వడ్డేశ్వరంలోని కేఈఎస్‌లో చదువుతూ మూడవ సెమిస్టర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన బుధవారం అభినందించారు. కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కేఈఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు అయినప్పటికీ టెక్నికల్ రంగంలో రాణిస్తూ, మంచి మార్కులు తెచ్చుకుంటున్నారని ప్రశంసించారు. సీఎంఈలో వి. కోమలి 897(99.6శాతం), కేవల్ ప్రసన్న 886 (98.4శాతం), శివ ఆర్యన్ 881(97.8 శాతం), జె.రమ్య 874(97శాతం) సాధించారు. ఈసీఈ విభాగంలో వి.సౌమ్య 916 (91.6శాతం) సాధించారు.



సావిత్రిబాయి పూలే పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్-ఇంజనీరింగ్ విభాగంలో బోధన సిబ్బందిగా పని చేస్తున్న డాక్టర్ రుద్రమల్ల వసంతకు సావిత్రిబాయి పూలే జాతీయ పురస్కారం లభించింది. ఆమె చేసిన శ్రేష్ఠమైన పరిశోధనల కృషికి ఈ అవార్డు దక్కింది. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర్‌లో జరిగిన కార్యక్రమంలో వసంతకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు, తదితరులు ఆమెను అభినందించారు.



మెరుగైన పారిశుధ్యం దిశగా చర్యలు

ప్రజాశక్తి-మంగళగిరి
పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని షరాఫ్ బజార్ పరిధిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణ యజమానులు చెత్తను నగర పాలక సంస్థ వారికి మాత్రమే అందజేయాలని కోరారు. రహదారులు, కాలువలపై వేయవద్దని చెప్పారు. పైపు లీకేజీలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

చిలువూరు రచయితకు పురస్కారం

ప్రజాశక్తి-దుగ్గిరాల
మండలంలోని చిలువూరు గ్రామానికి చెందిన రచయిత రంగిశెట్టి రమేష్‌కు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభ పురస్కారం లభించింది. విజయవాడలోని కౌతాపూర్ణ చంద్ర కళావేదికలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. వరల్డ్ ట్రేడర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ సంయుక్తంగా ఈ అవార్డును అందజేశాయి. సాహిత్య రంగంలో ఆయన చేసిన విశేష కృషికి ఈ గౌరవం లభించింది.

పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు
మండలంలోని పెదపరిమి, వడ్డమాను, నెక్కల్లు, నేలపాడు, శాఖమూరు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను బుధవారం నిర్వహించారు. పశువైద్యాధికారి ఎస్.రేణుకాదేవి ఆధ్వర్యంలో పెదపరిమి, వడ్డమానులో నిర్వహించిన శిబిరాలలో 294 పశువులకు, నేలపాడు, నెక్కల్లుల్లో 270 పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.

బాలికలను రక్షిద్దాం...

ప్రజాశక్తి-తెనాలిరూరల్
భారతదేశంలో లింగ వివక్షత నిర్మూలనపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ గుంటూరు టీమ్ మెంబర్ వాకా లక్ష్మణ్ నందన్ అన్నారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగంలోని రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో సంగంజాగర్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలబాలికలకు రక్షిద్దాం.. ఆడపిల్లలను చదవనిద్దాం అని పిలుపునిచ్చారు.

జెవివి ఆధ్వర్యంలో సైన్స్ ప్రయోగ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం, సృజనాత్మకత పెంపొందించటానికి జెవివి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్ ప్రయోగ పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు కోరారు. బుధవారం గుంటూరులో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, మూఢనమ్మకాలు, శాస్త్రీయ ధృక్పదం అంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. దీనిలో 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని 5 నిముషాల నిడివి గల వీడియోను పంపించాలని, ఇతర వివరాలకు 9000453600 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు టి.జాన్‌బాబు, జి.వెంకటరావు, టి.ఆర్.రమేష్, డాక్టర్ ఎ.సత్యనారాయణప్రసాద్, ఎస్.ఎం.సుభాని, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, జెవివి నాయకులు





